తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
30 మార్చి 2026
పేజీలు : 12
Follow :



# కాయ్ రాజా కాయ్..

- **ఐపీఎల్ జోరు.. బెట్టింగ్ హోరు**
- **క్రికెట్ బెట్టింగులతో యువత చిత్తు**
- **పల్లెలకు పాకిన ఐపీఎల్ బెట్టింగ్**
- **ఆన్‌లైన్ బెట్టింగుల వైపు యువత చూపు**
- **ప్రారంభమైన టి20 ఐపీఎల్ మ్యాచ్‌లు**

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 29 (జనం సాక్షి)** మొదటి రోజు నుంచే ఫోర్లు.. సిక్సర్లతో ఐపీఎల్ హోరెత్తుతోంది. ఇదే స్థాయి లో బెట్టింగ్ కూడా వేలు.. లక్షలకు చేరడం ఖాయమని అనుకుంటున్నారు. లాడ్జీలు.. డాబాలతో పాటు కేఫ్‌లు కూడా బెట్టింగ్‌లకు వేదికలవుతున్నాయి. రాత్రి పొద్దుపోయే వరకు కూడా వీటిల్లో ఇదే దందా. ఐపీఎల్ తాజా సీజన్ శనివారం నుండి ప్రారంభ అయింది. అప్పుడే జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ జోరందుకుంది. నగరం, పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో యువకులు, విద్యార్థులు, వ్యాపారులు దీనిపై ఆసక్తి కనబరుస్తున్నారు. టాస్ వేసినప్పటి నుంచి బాల్ టు బాల్, పరుగులు, వికెట్లు, స్టార్ క్రికెటర్స్ చేసే పరుగులు... ఇలా ప్రతీ దానిపైనా బెట్టింగ్ కడుతున్నారు. జిల్లాలో బెట్టింగ్ పలు రకాలుగా జరుగుతోంది. కొంతమంది గ్రూపులుగా ఏర్పడి, మరికొంత మంది బుకీల సహాయంతో బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. ఇదంతా నగదు రహితంగా సాగుతుండడం విశేషం. ఏరోజుకారోజు మ్యాచ్ ముగియగానే ఎవరెవరికి ఎంత ఇవ్వాలన్నది బెట్టింగ్ ముఠా లెక్కచూసుకుంటుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) మ్యాచ్ లపై భారీగా పందేలు కాయడానికి సిద్ధమవుతున్నారు.

**బెట్టింగ్‌ల నిర్వహణ ఇలా..**

ప్రస్తుతం ఐపీఎల్ టీ 20 క్రికెట్ లీగ్ మ్యాచ్ లు జరుగు తున్నాయి. రాత్రి వేళ మ్యాచ్ జరిగే సమయంలో యువత టీవీల ముందు కూర్చుని బెట్టింగ్ లకు పాల్పడుతున్నారు. ఓవర్ లో బ్యాట్స్మెన్ సిక్స్, ఫోర్లు కొడతాడా.. అవుటవుతాడా, సెంచరీ చేస్తాడా.. బౌలర్ ఎన్ని వికెట్లు తీస్తాడు.. మ్యాచ్ లో ఎవరు విజయం సాధిస్తారు.. తదితర మిగతా3లో

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



బెజ్జంకి,మార్చి29,(జనం సాక్షి): మండల కేంద్రంలోని ముత్తన్నపేట గ్రామంలో ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజిఎన్ఆర్జిఎస్)కింద రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నేడు ఘనంగా శ్రీకారం చుట్టారు.గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిసరత్నాకర్ రెడ్డి తో కలిసి గ్రామ సర్పంచ్ గుర్రాల అనురాధ బాల్ నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనురాధ మాట్లాడుతూ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తన్నపేట ఉప సర్పంచ్ మచ్చ కుమార్,వార్డు సభ్యులు బొర్రా సురేష్,గాజ మంగ,జేతనం రజినీకాంత్,కనగండ్ల రజిత,కనగండ్ల రామచంద్రం,గ్రామ శాఖ అధ్యక్షులు బండోజు సత్యం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రావుల సందీప్,సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మోమినాపూర్ ఘటనలో 7 గురికి రిమాండ్

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 29(జనం సాక్షి):నారాయణపేట జిల్లా మద్దూరు మండలం మోమిన పుర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో మొత్తం7మంది నిందితు లను పోలీసులు రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ఈ కేసు విచారణ డీఎస్పీ నల్లపు లింగయ్య చేపట్టగా అట్టి మైనర్ బాలిక పై ప్రధాన నిందితుడు పాలు మార్లు అత్యాచారానికి మిగతా2లో

# నిమ్జ్ నిరీక్షణకు తొలగిన తెర

**రూ:10628 కోట్ల పెట్టుబడులతో మౌలిక వసతులు**

**పలు కంపెనీలకు1186 ఎకరాల భూముల కేటాయింపు**

**తొలి దశలో.."కంపెనీల ఏర్పాటుకు త్వరలో శంకుస్థాపనలు"..!**

**కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు, నిర్మలా జగ్గారెడ్డిల చొరవతో చురుగ్గా పనులు పరిశ్రమల ఏర్పాటుతో వేలాది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఊపొందుకోనున్న రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం**

**నిమ్జ్ ప్రాజెక్టు ఏర్పాట్లపై "జనం సాక్షి" ప్రత్యేక కథనం**




**న్యాల్ కల్, మార్చ్ 29, (జనం సాక్షి) :** పలు పరిశ్రమల ఏర్పాటు కోసం 2013లో.. 51శాతం రాష్ట్రం, 49శాతం మేర కేంద్ర పెట్టుబడులతో ఏర్పాటు చేసిన "జాతీయ పెట్టు బడులు ఉత్పాదకమండలి" (నిమ్జ్) ప్రాజెక్టు ఏర్పాటుకు 14 సంవత్సరాల అనంతరం ఎట్టకేలకు తెరపడింది. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ల చొరవతో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి పనులు చక చక కొనసాగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ప్రాజెక్టు పనుల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన ఏర్పాటుకు శరవేగంగా చర్యలు చేపట్టింది. సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్, ఝురాసంఘం మండలా ల్లోని 17 గ్రామాల్లో.. దాదాపు 12600 ఎకరాల్లో పలు పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ చేపట్టింది. మిగతా4లో






## కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం

నారాయణపేట మార్చి 29(జనం సాక్షి): నారాయణపేట చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1 ఆధ్వర్యంలో ఆదివారం జాజాపూర్ గ్రామంలో వీధులను శుభ్రం చేశారు. వేసవి కాల ప్రత్యేక శిబిరం 5వ రోజు గ్రామంలో లో వాలంటీర్లు శ్రమదానం చేసారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, పచ్చదనం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంట్లో చెత్తను రోడ్డు పై వేయరాదని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు అందులో చెత్తను వేయాలని వాలంటీర్లు ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి జి. శ్రీనివాస్, అధ్యాపకులు అశోక్, అనిల్, రాము, వినోద్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌గా గెలిచిన హిందూ ఫ్రెండ్స్ సభ్యులకు ఘన సన్మానం



నారాయణపేట మార్చి 29(జనం సాక్షి):
హిందూ ఫ్రెండ్స్ చారిటబుల్ గ్రూప్‌లో ఉన్న ముగ్గురు సభ్యులు మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా ఎన్నిక కావడంతో ఆసంఘం సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. నారాయణపేట పట్టణంలోని వివిధ పాఠ శాల లో 1990-91పదోత రగతి బ్యాచ్ లో చదువు కున్న మిత్రులు ఏర్పరచిన హిందూ ఫ్రెండ్స్ చారిటేబుల్ ఆధ్వర్యంలో సభ్యులుగా ఉండి ప్రజాప్రతినిధులు గా ఎన్నికైన తోటి మిత్రులు ఒక టవ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ రెడ్డి,పదిహేనవ వార్డు కౌన్సిలర్ బండి రాజే శ్వరి శివరాం రెడ్డి,17వ వార్డు కౌన్సిలర్ కల్పన రఘు రామ య్య గౌడ్,21 వ వార్డు కౌన్సి లర్ కమాలపూర్ ప్రభాకర్ లను సన్మానించారు.ఈ కార్యక్రమం హిందూ ఫ్రెండ్స్ చారిటేబుల్ అధ్యక్షుడు ధనంగేరి లక్ష్మికాంత్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హిందూ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు అమ్మపల్లి చెన్న రెడ్డి, పవడి కృష్ణ,సుతారి రాంరెడ్డి,నందు పటేల్, పోలేపల్లి వినోద్ కుమార్, సుధాకర్,బండి శివరాం రెడ్డి రాజేష్,వెంకటేష్,నాగర్జున రెడ్డి, డాక్టర్.తిరుపతి,సతీష్ గౌడ్,మల్లికార్జున ,చింత రఘు నాగమల్లేశ్,కొండ్లోల శ్రీనివాస్,మన్నే జయ ప్రకాష్,సత్య నారాయణ, ప్రకాష్ గౌడ్,నారాయణ గౌడ్,శివ కుమార్ పాల్గొన్నారు.

## మోమినాపూర్ ఘటనలో 7 గురికి రిమాండ్

పాల్పడినాడని విచారణలో వెల్లడైం దన్నారు, అతనిపై, అతనికి సహకరించిన వ్యక్తులపైపోక్సో, ఐటీ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేసి సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని మొత్తం 7 మందిని రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు.నారాయణపేట జిల్లాలో, విద్యాసంస్థల్లో విద్యార్థులు భద్రత అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నామ ని, ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా అత్యవసర సమయంలో డయల్ 100 కి లేదా 112,1098 కి తెలియ జేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమస్యలను చట్టపరంగాపరిష్కరించకుండా స్వయంగా రాజీ ప్రయ త్నాలు చేయడం లేదా నేరా లను దాచిపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్ర మైన నేరాలుగా పరిగణించి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్పీ హెచ్చరించారు.

## మహనీయుల జీవితం అందరికీ ఆదర్శం

**జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్**

వనపర్తి బ్యూరో మార్చ్ 29 జనంసాక్షి
మహనీయుల జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.వచ్చే ఏప్రిల్ నెలలో బాబు జగ్జీవన్ రామ్,డా.బి.ఆర్. అంబేద్కర్ మున్నగు మహనీయుల జయంతులు ఉన్నందువల్ల ఇటీవల ఆ ఉత్సవ కమిటీని జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ కన్వీనర్ గా గంధం నాగరాజును ఎంపిక చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని సాహితీ కళా వేదిక పక్షాన ఆదివారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం తపించిన ఆనాటి మహనీయులు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకులని,వారి మార్గం అనుసరణీయం అని అన్నారు.గంధం నాగరాజు ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరగాలని కళా వేదిక ప్రతినిధులు తమ ఆకాంక్షను తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో సూర చంద్ర శేఖర్, దేశి



రాములు యాదవ్,బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాసులు,మీసాల రాములు,పెరుమాళ్ళ శ్రీనివాసులు,నారాయణ,తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్‌పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

నాగర్ కర్నూల్, మార్చి 29 (జనంసాక్షి)
నాగర్ కర్నూల్ రాష్ట్రంలోని నిర్మల్‌లో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సంతోష్ రాజుపై దాడి చేసిన ఎంఐఎంకు చెందిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వాసవి యువసేన అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ గౌరవ అధ్యక్షులు డివి నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వైద్యుడు పై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం పోలీసులను ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బిల్లకంటి నందు, మలిపెద్ది చంద్రశేఖర్, భాను ప్రకాష్, కిషోర్, సంతోష్, శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులైన మహిళలకు,అమ్మకు అక్షరమాల

వనపర్తి బ్యూరో మార్చ్29 జనంసాక్షి
వనపర్తి జిల్లాలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిరక్షరాస్యులైన మహిళలకు, అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమంతో ఆదివారం పరీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని వనపర్తి మండలంలోని చిట్యాల, అంకూరు, చిమనగుంటపల్లి ,తూర్పు తాండ గ్రామాలను, వనపర్తి మున్సిపాలిటీని సందర్శించారు.అన్ని గ్రామాలలో డి ఆర్ డి ఓ, సర్ఫ్ ,మెప్మా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దీనివల్ల మహిళల లో అక్షరాస్యత పెరిగి,వనపర్తి జిల్లా సంపూర్ణ అక్షరాస్యత జిల్లాగా మారాలని, జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి ప్రతాపరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీమహానంది,ఏపీఎం శ్రీబుచ్చన్న,డిఆర్డీఓ, సిబ్బంది పాల్గొన్నారు.



## కుర్తిరావులచెరువులో ఘనంగా మట్టల ఆదివారం



మల్దకల్ మార్చి 29 (జనంసాక్షి)మండల పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామంలో ఎంబి సంఘం ఆధ్వర్యంలో మట్టల ఆదివారం సందర్భంగా పిల్లలు పెద్దలు యవనస్తులు స్త్రీలు పురుషులు అందరూ కలిసి మట్టలఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి స్థానిక సంఘ కాపరి రెవరెండ్ ఇశ్రాయేలు పాస్టర్ టెరిటోరియల్ అసిస్టెంట్ డైరెక్టర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘం పెద్దలుస్వామి,దాస్,మహేష్, పేతురు,రాజేష్,బతుకన్న, మలకల్,శాంతిరాజు,తిమోతి, గోవర్ధన్,రంగబ్బాయి కృష్ణ, చిన్న బుచ్చన్న,జాన్, వెంకటన్న,ఫోటోగ్రాఫర్ ప్రవీణ్13 మంది సంఘ పెద్దలు కలిసి మట్టలాధికారం దేవునికి మహిమ కరంగా నిర్వహించారు.

## ఈద్ మిలాప్‌లో ఆదర్శ్ రెడ్డి




రామచంద్రాపురం,మార్చి 29 (జనం సాక్షి)
పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో ఉన్న మస్జిదే మొహమ్మదియా మస్జిద్‌లో నిర్వహి ంచిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు ఈద్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో సోదరభావం, సామరస్యంతో పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. మస్జిద్




సదర్ హమీద్, మౌలానా ముఫ్తీ హసదుద్దీన్, ఆలమ్ అంసారి, మొయినుద్దీన్, వాజిద్ పాషా, మహమ్మద్, ముబిన్, మైనారిటీ ప్రెసిడెంట్ అజీముద్దీన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాషా తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల రథోత్సవం



పెద్ద శంకరంపేట్, మార్చి 29 (జనం సాక్షి) సీతారాముల ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లో శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం వేకువజాము న వరకు శ్రీ సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా రమనీయంగా నిర్వహించారు. సీతారాముల లక్ష్మణ విగ్రహాలను ప్రతంపై ఉంచి పట్టణ పురవీధుల గుండా రతాన్ని ఊరేగించారు. గతంలో కాశయ్య జండాలతో రకరకాల పూలతో పాటు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. యువకులు పెద్దలు జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ స్థానిక రామాలయం నుండి పట్టణ పుర వీధుల గుండా భవాని మాత ఆలయ కమాన్ వరకు రతాన్ని ఊరేగించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళహారతుల తో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజ్జరి కనకరాజు, కందుకూరి రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు మురళి పంతులు, సుభాష్ గౌడ్, రాగం సిద్ధు, గంగారెడ్డి, అన్నారు సత్యనారాయణ, గద్దం మల్లేశం, గ్రామ పెద్దలు ఆయా కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ఎడ్లబండ్ల ఊరేగింపు

జోగిపేట మార్చి 29 జనం సాక్షి జోగిపేట జోగినాథ్ జాతరలో భాగంగా ఆదివారం సాయంత్రం ఎడ్ల బండ్ల ఊరేగింపు అట్టహాసంగా సాగింది. జోగిపేట రైతుల చె ఎడ్లబండ్లను సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి డప్పు చప్పులు బ్యాండ్ మేళాలతో పట్టణం లోని పురవీధుల గుండా బండ్ల ఊరేగింపు సాగింది. రైతులు డాన్స్ లు చేసుకుంటూ ఉత్సాహంగా కదిలారు. జోగినాథ్ మహారాజ్ కీ జై అనే నినాదాలతో పట్టణం దద్దరిల్లిపోయింది.

# పాతూరులో నీటి ఏద్దడి

**- అవస్థలుపడుతున్న ప్రజలు**

మెదక్ రూలర్ మార్చి 29( జనం సాక్షి) మెదక్ మండలం పాతూర్ గ్రామంలో నీటి ఏద్దడి నెలకొంది. ఎండల తీవ్రత పెరగడంతో పాతూరు ప్రాంతంలో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చింది. భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లన్ని వట్టిపోయి, ప్రజలు గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నారు. పంచాయతీ సరఫరా చేసే మంచినీరు సరిపోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను అధిగమించడానికి అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ట్యాంకర్ రాగానే ప్రజలు బిందెలతో క్యూ కడుతున్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన వెంకటేశ్వరపల్లి సర్పంచ్ పండుగ శ్రీకాంత్



కోహెడ మార్చి 29 (జనంసాక్షి): మండలంలోని వెంకటేశ్వరపల్లి 998 సర్వే నంబర్ లో ఉన్న కోహెడ డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుండి వేరే ప్రదేశానికి మార్చాలని, గ్రామ సమస్యలు పరిష్కరించాలని, గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వెంకటేశ్వర పల్లి గ్రామ సర్పంచ్ పండుగ శ్రీకాంత్ హైదరాబాద్ బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి వార్డ్ సభ్యులు అలాగే గ్రామస్తులతో కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కంది సతీష్ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు గుజ్జ శ్రీనివాస్ రెడ్డి, అట్ల శ్రీనివాస్,బొజ్జ రమేష్,రెడ్డి సంఘం అధ్యక్షుడు గుజ్జ సంజీవ్ రెడ్డి,గవ్వ కిషన్ రెడ్డి,పండుగ శ్రీనివాస్,సయ్యద్ గోరెమియా, దానబోయిన సంజీవ్ గ్రామస్థులున్నారు. అలాగే కోహెడ మాజీ ఎంపీపీ కోక్కుల కీర్తి సురేష్, పరివేద సర్పంచ్ మీస కొమురయ్య తదితరులున్నారు.

## మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్‌గా రాజశేఖర్ రెడ్డి



మక్తల్, మార్చి 29 (జనంసాక్షి) ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్ మున్సిపాలిటీ నుండి బిజెపి తరఫున గెలు పొందిన కౌన్సిలర్ల సమావేశం ఆదివారం పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ కొం డయ్య నివాసంలో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మక్తల్ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ గా ఒకటి వార్డు నుండి గెలుపొందిన బి.రాజశేఖర్ రెడ్డిని ఎన్ను కున్నారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నాల్గవ వార్డు నుండి గెలుపొందిన పీకే. నరసింహను ఎన్నుకున్నారు. వీరిని రెండవ వార్డు నుండి గెలుపొందిన టప్పు కృష్ణ ప్రతిపాదించారు. సోమవారం జరగనున్న మున్సిపల్ బడ్జెట్ సమావేశం, కోఆప్షన్ సభ్యుల ఎన్నిక సం దర్భంగా బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎంపిక చేపట్టారు. అద ే విధంగా ఇతర అంశాలపై చర్చించారు. పాల కవర్గం చర్చ సందర్భంగా పాలకవర్గం మం చి పనులు ప్రతిపాదించిన సందర్భంలో అభినందించడం ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించడం చేయాలని సూచించారు. పాలకవర్గం అనుసరించే అంశాలపై ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజా వ్యతిరేక విధానా లను ఎండగడుతూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం బిజెపి సభ్యులు పాటుపడాలని ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కొండయ్య సూచించారు. బిజెపి ఫ్లోర్ లీడర్ గా ఎంపికైన బి.రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎంపికైన పీకే నరసింహ లను అదేవిధంగా 2వ వార్డు కౌన్సిలర్ టప్పు కృష్ణ లను రాష్ట్ర నాయకులు కొండయ్య పార్టీ కండువాలతో సన్మానించి అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపల్ లో పనిచేసి ప్రజల మన్ననలు పొంది పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# కాయ్ రాజా కాయ్..

అంశాలపై వేల రూపాయల బెట్టింగ్ లు నిర్వహిస్తున్నారు. నగదు సంపాదించవ చ్చనే ఆశతో బెట్టింగ్ ఉచ్చులో చిక్కుకుని అప్పుల పాలవుతున్నారు.

**అంతా ఆన్‌లైన్‌లోనే..**

ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతూ ఎక్కువ మొత్తంలో పందెం కాస్తున్నారు. కొందరు సెల్ ఫోన్ ద్వారా బెట్టింగ్ కాస్తున్నారు. బెట్టింగ్ కు పాల్పడే వారు ఇతరులకు అర్థంకాకుండా కోడ్ భాష ఉపయోగిస్తున్నారు.

దీని ఆధారంగానే బెట్టింగ్ లో గెలిచిన వారికి డబ్బులు పంపిణీ జరుగుతోంది. పందెంరాయుళ్ల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్న నిర్వాహకులు వారి బ్యాంక్ ఖాతాలో కనీస నగదు నిల్వ ఉండేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటారు. బ్యాంక్ ఖాతాల్లో డబ్బు నిల్వ చూపించి ఆన్లైన్ ద్వారా బెట్టింగ్ కాస్తున్నారు. మ్యాచ్ ప్రారంభంలో 'హిట్టింగ్' అండ్ 'ప్లేయింగ్ పద్ధతిని అనుసరించి అలా అలా ఉత్సాహావంతుల్ని, బెట్టింగ్ పై ఆసక్తి ఉన్నవారిని పూర్తిస్థాయిలో తమ ఉచ్చులో దిగేలా చేస్తున్నారు.

**టాస్ దగ్గర నుంచి..**

బెట్టింగ్ పలు రకాలుగా ఉంటోంది. ముఖ్యంగా ఒక జట్టు టాస్ గెలిచే విషయంతో వ్యవహారం ప్రారంభమవుతోంది. అక్కడి నుంచి జట్టు చేసే స్కోరు, ప్రముఖ ఆటగాళ్లు కొట్టే పరుగులు, వికెట్లు...పలు అంశాలపై దేనికి దానికే అన్నట్లు పందేలు కాస్తున్నారు.

ఆఖరికి ప్రముఖ బౌలర్ ఎటువంటి బంతి వేస్తాడో అనే విషయంపైనా పందేలు సాగుతున్నాయి. ఇదంతా ఆన్ లైన్ లో కొన్ని యాప్ల ద్వారా, సెల్ ఫోన్ మెసేజ్ ల ద్వారా చేస్తున్నారు. ప్రతి ఓవర్ కు పరుగులు, ఫోర్లు, సిక్స్ లు, వికెట్స్ తదితర వాటిపై బెట్టింగులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

**దారితప్పుతున్న యువత..**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా చాలామంది యువత క్రికెట్ బెట్టింగ్‌లకు అలవాటుపడుతున్నారు. దీంతో తల్లిదండ్రులు ఏమి చేయాలో తోచక ఆందోళన చెందుతున్నారు. తమ బిడ్డలు ఉన్నత చదువులు చదువుతున్నారని రోజంతా కాయకష్టం చేసి కూడబెట్టిన డబ్బును అందిస్తున్న తల్లిదండ్రులకు యువత తీరు వేదన కలిగిస్తోంది. ఒకరిని చూసి ఒకరు క్రికెట్ బెట్టింగ్ లకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తుండడంపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నరు. భవిష్యత్తుపై అవగాహన లేని యువకులు బెట్టింగ్ ల కోసం కొంత మంది చోరీలకు పాల్పడడం, ఆపై పరారవడంతో తమ బిడ్డల భవిష్యత్తు ఏమిటంటూ పలువురు తల్లిదండ్రు లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉచ్చులో చిక్కుకుంటున్న యువత..**

క్రికెట్ పై మోజు పెంచుకుని ఆపై... బెట్టింగ్ అత్యాశకు పోయి యువత బెట్టింగ్ ముఠా ఉచ్చులో చిక్కుకుంటోంది.

భారీ మొత్తానికి పందెం కాసి ప్రతికూల ఫలితం వస్తే ఆర్థికంగా నష్టపోతున్నారు. కొంతమంది బంగారు ఆభరణాలను సైతం తాకట్టు పెడుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలలో ఎక్కువగా బెట్టింగ్ కు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

**బెట్టింగ్‌ల నుండి యువతను కాపాడుకుందాం**

**- సంగారెడ్డి రూరల్ ఎస్సై ఎస్. మధుసూదన్ రెడ్డి.**

క్రికెట్ బెట్టింగుల నుండి యువతను కాపాడే బాధ్యత అందరిపై ఉందని సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా ఎస్పి పారితోష్ పంకజ్ ఆదేశాల మేరకు ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లపై నిఘా పెంచినట్లు తెలిపారు. ఐపీఎల్ ని కేవలం ఆటగా మాత్రమే చూసి ఎంజాయ్ చేయాలని అలాకాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమమైన మార్గాలు వెతుకుతూ బెట్టింగ్ పాల్పడి, డబ్బులు కోల్పోయాక నేరాల వైపు వెళ్లడం సరైనది కాదన్నారు. చిన్నగా ప్రారంభమైన ఈ బెట్టింగ్ పెద్ద మొత్తంగా మారి బెట్టింగ్ లో డబ్బులు కోల్పోయాక కుటుంబంలో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడికి గురై సూసైడ్ చేసుకునే దాకా వెళుతుందన్నారు. కాబట్టి తల్లిదండ్రులు ముఖ్యంగా మీ పిల్లలు ఆన్ లైన్ క్రికెట్ చూస్తున్న,బెట్టింగ్ యాప్స్ డౌన్లోడ్ చేసుకున్న గమనిస్తూ ఉండాలని సూచించారు. ఎవరైనా బెట్టింగ్ పాల్పడి నట్టు మీకు సమాచారం ఉంటే 8712656746 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే వాళ్లపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం కోసం మేము రెడీగా ఉన్నామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.

## పోతాంశెట్టిపల్లిలో రేపటినుండి పెద్దమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవాలు

**ప్రముఖులను ఆహ్వానించిన ఆలయ కమిటీ నాయకులు**



కొల్చారం, మార్చి 29, (జనం సాక్షి): కొల్చారం మండలం పోతాంశెట్టి పల్లి గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు జరగనున్నాయని ముదిరాజ్ సంఘం ప్రకటించింది. ఆలయ కమిటీ నాయకులు దుర్గేష్, బ్రహ్మం, శ్రీనివాస్, పెంటయ్య, ఏగొండ తదితరులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావును, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ను సీనియర్ కాంగ్రెస్ నేత మ్యాడం బాలకృష్ణను ఈ ఉత్సవాలకు ఆహ్వానించారు. ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఉత్సవాలు ఈనెల 31 నుండి వచ్చేనెల రెండవ తేదీ వరకు జరగనున్నాయన్నారు. భక్తులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నాయకులు తెలిపారు.





# నిమ్జ్ నిరీక్షణకు తొలగిన తెర

ఈ నెల మార్చ్ 2న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధ్యక్షతన టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, విశాలాక్షి, జహీరాబాద్ ఆర్డిఓ దేవుజా, జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, పరిశ్రమల యాజమాన్యంతో.."పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన" తదితర అంశాలపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సేకరించిన నిమ్జ్ భూముల్లో సర్వే చేపట్టి, హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో పనులను ఆపే ప్రసక్తే లేదని, పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**శరవేగంగా మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం..**

ఈ పాటికే పలు పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించిన భూముల్లో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం ముమ్మరంగా పనులను చేపట్టింది. తొలి విడతగా న్యాల్ కల్, ఝరాసంఘం మండలాల్లో 3500లను గుర్తించిన భూముల్లో 3245 ఎకరాల్లో పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు మార్చ్ తొలి వారంలో కసరత్తు చేపట్టారు. జిల్లా అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, డీఎస్పీ, తహసిల్దార్లు, సీఐ, పోలీస్ బృందం రక్షణలో స్థానిక భూ నిర్వాసితులతో చర్చించి ఈ పాటికే సేకరించిన భూముల్లో సర్వే చేపట్టి హద్దు రాళ్లను ఏర్పాటు చేశారు. విద్యుత్తు, సీసీ రోడ్లు, నీటి సౌకర్యం, కార్మికుల కోసం షెడ్ల ఏర్పాట్లు, తదితర పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.

**1186 ఎకరాల్లో.. రూ:10628 కోట్లతో పరిశ్రమల ఏర్పాటు..**

తొలిదశ పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారంలో భాగంగా అధికార యంత్రాంగం పలు పరిశ్రమల ఏర్పాటుకు 1186 ఎకరాలను కేటాయిం చింది. కేటాయించిన భూముల్లో "హ్యుందాయ్" (కార్ల పరిశ్రమ) కంపెనీ ఏర్పాటు కోసం కంపెనీ యాజమాన్యం ఇటీవలే కేటాయించిన భూము లను పరిశీలించింది. 511ఎకరాల్లో రూ:1000 కోట్లతో ఈవీఎం టెక్నాలజీ సంస్థ ఈ పాటికే ఒప్పందం కుదుర్చుకుంది. తాజాగా 675 ఎకరాల్లో రూ:8528 కోట్లతో కార్ల తయారీ కర్మాగారం ఏర్పాటు కోసం త్వరలోనే శంకుస్థాపన చేయనుంది. రూ:2100 కోట్లతో ఎలక్ట్రానిక్ కార్ల తయారీకి ఈ వాటికే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే ప్రాజెక్టుల ఏర్పాటుకు శంకుస్థాపనలు చేసి పూర్తిచేరినట్లు తెలుస్తోంది.

**హద్దురాళ్లను తొలగిస్తే చర్యలు, పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం..**

పరిశ్రమల ఏర్పాటు కోసం కేటాయించిన భూముల్లో జిల్లా యంత్రాంగం సర్వే చేపట్టి హద్దురాళ్లను ఏర్పాటు చేసింది. మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అధికార బృందానికి ఆదేశించారు. నిమ్జ్ ఆధీనంలోని భూముల్లో రైతులు సాగుచేసిన పంట లకు నష్టం కలిగించకూడదని, తప్పనిసరిగా పంటలకు నష్టం వాటిల్లితే సంబంధిత భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని కలెక్టర్ స్థానిక అధికార బృందానికి ఆదేశించినట్లు సమాచారం.



# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



వనపర్తిలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు









వనపర్తి బ్యూరో మార్చ్ 29 జనంసాక్షి
తెలుగుదేశం పార్టీ 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వనపర్తి తెలుగుదేశం పార్టీ అద్యరములో పట్టణంలో ని హనుమాన్ టేకిడి లో ఉన్న, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిచారు. తెలుగుదేశం పార్టీ జెండాను రామన్ గౌడ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి. రాములు మాట్లాడారు. అనంతరం వనపర్తి పట్టణ ప్రధాన రహదారుల గూండా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండి దస్తగిరి, రాష్ట్ర నాయకులు న్యాయ వాదీ షాకీర్ హుస్సేన్, వనపర్తి మండల నాయకులు చిట్యాల బాలరాజ్ ,అప్పా యపల్లి బాలయ్య ,ఉపేందర్ ,దాసు. పెద్దమందడి మండల నాయకులు రాధాకృష్ణ గణపురం మండల నాయకులు-యాదయ్య, శ్రీను .పెబ్బేరు మండల నాయకులు-సితార ,వాకిటి బాలరాజు, రాఘువేందర్ గౌడ్ అలాగే వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాగితాల లక్ష్మయ్య మేదరి బాలయ్య, ఆవుల శీను, ఫారుక్ బి శేఖర్ ,శివాచారి కృష్ణయ్య ,ముక్తార్, రాజు మేస్త్రి, కొత్తగొల్ల శంకర్ కె గిరి డి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాలో వార్షికోత్సవ వేడుకలు**

ఖిల్లా ఘనపురం, 29, మార్చ్ (జనం సాక్షి):
ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణ ఆవరణలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా స్థానిక టీడీపీ పార్టీ నాయకులు యాదయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నాయకులు యాదయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ముదిరాజ్ పెద్ద విష్ణు, శేషయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

మల్దకల్ మార్చి 29 (జనంసాక్షి)
మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు బంగి గోవిందు పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలియుగ పురుషుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో నడిపి సవారన్న,తిమ్మప్ప,రంగన్న, నర్సింహులు, తిరుపతి, రంగస్వామి,సిద్దు,వీరన్న, జయనందము,శివన్న, తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**- పతాకావిష్కరణ చేసిన జిల్లా అడక్ కమిటీ సభ్యులు అశోక్**

తూప్రాన్ మార్చి 29 (జనం సాక్షి):
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని తూప్రాన్ కిష్టాపూర్ గ్రామాలలో ఘనంగా జరిగాయిగజ్వేల్ నియోజ కవర్గం తూప్రాన్. కిష్టాపూర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను టిడిపి మెదక్ పార్లమెంటరీ అడక్ కమిటీ మెంబర్ ఉప్పల అశోక్ గుప్త ఆధ్వర్యంలో కథాకవిష్కరణ చేశారు . టిడిపి ప్రభుత్వ హాయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు గుమ్మడి జనార్ధన్, కుమార్ యాదవ్, సుక్క స్వామి, జాలిగామ స్వామి గౌడ్ , కుమార్, సత్యనారాయణ గౌడ్, సత్యయ్య, ముత్యాలు, ఉడుగుల కృష్ణ, రవీందర్ గౌడ్, నర్సింలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రచనలో పట్టు సాధించి .. విజేతగా నిలిచి




పాపన్నపేట, మార్చి 29 (జనంసాక్షి) :
భాషోపాధ్యాయ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో పాపన్నపేట ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న కరెల్ల వైష్ణవి విజేతగా నిలిచింది. ఆదివారం హన్మకొండలో జరిగిన వేడుకలో ప్రముఖ కవి,సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్ నగదు, మెమెంటో, ప్రశంసా పత్రం విద్యార్థినికి అందజేశారు. రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచిన బాచారం గ్రామానికి చెందిన వైష్ణవి కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్,తెలుగు ఉపాధ్యాయులు.. గిర్ని అంజాగౌడ్,భట్టు నాగరాజు, మంగ నర్సింలు అభినందించారు.

## ఆర్థిక ఇబ్బందులతో .. తిరిగి రాలేదు

పాపన్నపేట, మార్చి 29 (జనంసాక్షి) :



ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నార్సింగి గ్రామంలో ఆదివారం వెలుగు లోకి వచ్చింది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. గ్రామానికి చెందిన ఫిరంగి సత్యనారాయణ (50) కల్లు వ్యాపారం చేస్తూ జీవితం సాగిస్తున్నాడు. వారం రోజుల క్రితం ఆయన పెద్ద కుమార్తె నిశ్చితార్థం జరిగింది. త్వరలో పెళ్లి ఉండ డంతో పెళ్లికి డబ్బులు లేక రుణం కోసం తీవ్ర ప్రయత్నం చేసిన డబ్బులు ఎక్కడ లభించక పోవడంతో మనస్థాపం చెందాడు. ఈక్రమం లో ఆయన శనివారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబీకులు చుట్టూ పక్కల వెతకగా ఆదివారం ఉదయం గ్రామ రోడ్డు పక్కన పాడు బడిన రైస్ మిల్లులో ఉరి వేసుకుని కనిపించాడు. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య స్వర్ణలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎస్‌ఎచ్‌జి మహిళలకు 'ఉల్లాస్' పరీక్ష

సందర్శించిన ఢిల్లీ బృందం

అందోలు, మార్చి29 జనం సాక్షి
స్వయం సహాయక సంఘాల మహిళలకు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా 'ఉల్లాస్' పరీక్ష నిర్వహించారు. మహిళలు అక్షరాస్యతలో సాధించిన ప్రగతిని పరీక్షించేందుకు ఉల్లాస పరీక్ష నిర్వహించగా అందోలు మండలంలోని చింతగుంట లో జరిగిన 'ఉల్లాస్' పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించేందుకు ఢిల్లీ బృందం వచ్చారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖాముఖి మాట్లాడి మహిళల్లో అక్షరాస్యత ఆవశ్యత గురించి వివరించి చెప్పారు. భవిష్యత్తు అంతా డిజిటల్ యుగం కానుందని అందుకు అనుగుణంగా మహిళలు తమను తాము మార్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం సహాయక సంఘాల మహిళలతో ప్రత్యేకంగా సమావేశమై స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు లబ్ధి పొందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకుల నుండి రుణాలు సకాలంలో అందుతున్నాయా? అని.. అవి తిరిగి చెల్లించడంలో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. వ్యాపారాలు నిర్వహించే అవకాశాల గురించి వారితో ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమంలో సర్పంచ్, వార్డు మెంబర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివో, సీసీ, ఢిల్లీ బృందం పాల్గొన్నారు.

# గంగోజిపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చౌటకూర్, మార్చి 30 (జనం సాక్షి): రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం గంగోజిపేట గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ నవనీత కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్ల నిర్మాణంతో వర్షాకాలంలో బురద, ఇతర ఇబ్బందుల నుండి గ్రామస్తులకు ఉపశమనం కలుగుతుంది. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నమండల అధ్యక్షులు నత్తి దశరథ్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యమైన రోడ్లు వేస్తామని వారు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు. నేడు మండలంలోని గంగోజీపేట గ్రామములో ఎన్ ఆర్ జీ ఎస్ ఫౌండ్ కింద శ్రీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గ్రామానికి 10 లక్షల రూపాయలను మంజూరు చేయగా గ్రామంలోని సిసి రోడ్డు పనులను ఈరోజు ప్రారంభోత్సవం జరిగిందని



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చౌటూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, గంగోజీపేట సర్పంచ్ సునీత అశోక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ బాల గౌడ్ యూత్ అధ్యక్షులు శ్రావణ్, గ్రామ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవతో ఎప్పటికైనా గుర్తింపు

**మల్యాల మల్లేశం**





నంగునూర్, మార్చి 29(జనం సాక్షి ) మానవసేవయే మాధవ సేవ అన్నట్లుగా తాను కష్టపడిన దాంట్లో ఎంతో కొంత జన్మస్థానంలో ఖర్చు చేయాలంటూ తన పుట్టిన గడ్డపై ఏదో రూపంలో గుళ్ళు గోపురాలు లాంటి కార్యక్రమాలకు నేనున్నాను అంటూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే ఊరు విడిచి సిద్దిపేటలో కులవృత్తి పనిచేసుకుంటూ స్థిరపడ్డ మల్యాల మల్లేశం గ్రామాభివృద్ధికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నాడు నంగునూర్ మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన మల్యాల మల్లేశం. కుటుంబం దాదాపు 40 సంవత్సరాల క్రితం గ్రామం విడిచి వెళ్లి సిద్దిపేటలో కులవృత్తి చేసుకుంటూ స్థిరపడ్డారు. గత పది సంవత్సరాల నుండి గ్రామంలో ఎవరికి ఆపదొచ్చిన నేనున్నానంటూ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నాడు. గత పది సంవత్సరాల క్రితం హరిజనవాడలో వెయ్యిలు ఖర్చు చేసి ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ఇప్పించి దానికి తోడు ఘనంగా ఉత్సవాలను నిర్వహించాడు. తర్వాత అలా కాకుండా తన తండ్రి వారసత్వంగా వచ్చిన వ్యవసాయ పొలాన్ని చూసుకుంటూ గ్రామంలో చిన్న పాటిగా గూడును నిర్మించుకున్నాడు వారం 10 రోజులకు ఒకసారి గ్రామాన్ని సందర్శిస్తూ గ్రామంలో సమిష్టిగా ఏది చేయాలనుకున్న తన దృష్టికి తీసుకువస్తే నేనున్నానంటూ తన వంతు సహాయంగా నిలుస్తానంటూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నాడు. గత ఐదు సంవత్సరాల క్రితం గ్రామ దేవత అయిన పోషవ్వ తల్లి ఆలయాన్ని పునర్నిర్మాణంలో భాగంగా దేవాలయాన్ని అభివృద్ధి చేశాడు. రిపబ్లిక్ దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం దాదాపు 20,000 రూ,పెట్టి వాటర్ ఫిల్టర్ తోపాటు వాటర్ బాటిల్ లను విద్యార్థులకు అందజేశాడు. శ్రీరామనవమిని పురస్కరించుకొని గ్రామములోని ఆంజనేయ దేవాలయ ఆవరణలో సీతా రాముల కళ్యాణం జరిపించడం గత నాలుగు సంవత్సరాల నుండి జరుగుతుంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం మల్యాల మల్లేశం తన సొంత డబ్బులు 50వేల రూపాయలు ఖర్చుచేసి శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత, ఆంజనేయుని పంచలోహ విగ్రహాలను తెచ్చి గ్రామస్తులకు అందజేసి పెద్ద ఎత్తున శ్రీరాముని కళ్యాణం నిర్వహింపజేశాడు. తాను బ్రతుకున్నన్ని రోజులు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తనకు వచ్చిన దానిలో ఎంతో కొంత గ్రామాభివృద్ధికి ఖర్చు చేయడమే తన లక్ష్యంగా అంటున్నాడు. గ్రామస్తులు సహకరిస్తే రాబోయే రోజుల్లో గ్రామంలో రామాలయం నిర్మించడమే తన లక్ష్యమని ముందుకు సాగుతున్నాడు పదవుల కోసమో వేరే దానికోసమైనా ఆశపడి గ్రామానికి రాలేదని తన చిన్నతనంలో అనుభవించిన జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం కోసమే తాను గ్రామ అభివృద్ధి కోసం భాగస్వామిగా పనిచేస్తానంటున్నాడు సిద్దిపేటలో ఉంటూ అంక్షాపూర్ గ్రామమే కాకుండా నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనైనా నిరుపేదలు పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు, ఆర్థికంగా చితకబడి ఉంటే పెళ్లి బట్టలు, బియ్యం ఇలాంటి ఇస్తూ నిరుపేదలకు బాసటగా నిలిచి ఆర్థికంగా ఆదుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

# ధర్మమే జీవన మార్గం..

**- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి - ముగిసిన వసంత నవరాత్రులు**



నారాయణఖేడ్: మార్చి 29 (జనం సాక్షి) మన జీవితాన్ని సత్యం, న్యాయం, మంచి ప్రవర్తన, మానవత్వం, సేవాభావం, బాధ్యతతో నడిపించడమే నిజమైన జీవన విధానం అని, ప్రతి ఒక్కరూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని మహామండలేశ్వర్, బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ సంస్థాన్ పీఠాధిపతి డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. ఆదివారం మనూరు మండలం బెల్లాపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజు ఆధ్వర్యంలో పూజ్యశ్రీ ఆనందగిరి మాత గత 9 రోజులుగా నిర్వహించిన వసంత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా ముగిశాయి. ముగింపు రోజున గణపతి పూజ, కలశ స్థాపన, లలిత సహస్రనామ పారాయణం, చండీ పారాయణం, చండీ హోమం, రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళహారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రవచనామృతాన్ని అందించారు. దేవీ ఉపాసనతో మనస్సు శుద్ధి చెంది ధర్మ మార్గంలో నడిచే శక్తి కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ సేవాభావంతో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూజ్యశ్రీ నందినిగిరి మాత,కాశీ దత్తు రెడ్డి, పట్లోళ్ల పండరినాథ్ పాటిల్, మేకల దత్తు రెడ్డి, శ్యామ్ పాటు వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## జాతి నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ పాత్ర అద్వితీయం



సంగారెడ్డి టౌన్ మార్చి 29 (జనం సాక్షి) తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు 2, 3, 4 ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలవకూర్, మల్కాపూర్, అంగడిపేటలో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిబిరాలలో భాగంగా "జాతి నిర్మాణంలో ఎన్ఎస్ఎస్ పాత్ర" అనే అంశంపై ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన యువజన సంఘాల నాయకుడు డాక్టర్ కూన వేణు మాట్లాడుతూ, కుల, మత, భాష, ప్రాంత భేదాలు లేకుండా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నిరంతరం సామాజిక సేవలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ్ కుమార్, డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- చైర్మన్ నాగేష్ శెట్కార్**




నారాయణఖేడ్ మార్చి 29 (జనం సాక్షి) : నారాయణఖేడ్ నియోజకవర్గం అబ్బేందా గ్రామంలో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ అంబికా కిరణ్ ఆధ్వర్యంలో ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగేష్ శెట్కార్ మాట్లాడుతూ గ్రామాలు, తండాల అభివృద్ధికి మౌలిక వసతులు అత్యంత కీలకమని అన్నారు. ముఖ్యంగా రహదారులు ప్రజల రోజువారీ జీవితంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. చేపట్టిన సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు నాణ్యతతో పాటు సమయానికి పూర్తిచేయాలని, ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం కలిగేలా అధికారులు, కాంట్రాక్టర్లు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. శ్రీనివాస్ రెడ్డి ధర్మ రెడ్డి సంగప్ప విజయకుమార్ స్వామి శంకర్ గౌడ్ కాశీనాథ్ స్వామి నర్సన్న పాల విఠల్ మారుతి రాజు జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కన్నపేట గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభం

మెదక్ మార్చి 29 (జనవరి సాక్షి) : హవెలి ఘనపూర్ మండలం జక్కన్న పేట గ్రామంలో సర్పంచ్ చామంతుల సత్యనారాయణ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కల్సి సీసీ రోడ్లను ప్రారంభించరు. ముందుగా సర్పంచ్ చామంతుల సత్యనారాయణ సీసీ రోడ్ల పనలకు కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రావు గ్రామ అభివృద్ధికి సహకారం పూర్తిగా ఇస్తున్నారని గ్రామంలో అన్ని విధుల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రోత్సహం ఇస్తున్నారని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పరుస్తామని అన్నారు. గంతలో కంటే ఎక్కువ స్థాయిలో పని చేసి చూపిస్తానన్నిరు. మాటలు కాదు చేతల్లో చూపిస్తానని పేర్కొ న్నారు. అన్ని విధులుగా సహకారం అందిస్తున్న ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.

## వనదుర్గమ్మ సన్నిధిలో కలెక్టర్

పాపన్నపేట, మార్చి 29 (జనంసాక్షి) : పుడమి సాక్షిగా ప్రకృతి ఒడిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఆదివారం మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు శంకర్,పార్థివ శర్మ లు మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో వీరేశం తదితరులు ఉన్నారు.



# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతం

## రీజనల్ కోఆర్డినేటర్ కళ్యాణి ఆకస్మిక తనిఖీ





వెల్దండ మార్చి 29 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని గుండాలలో ఉన్న ఏకలవ్య స్కూల్ లో 6వ తరగతి ప్రవేశపరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 450 మంది విద్యార్థులకు గాను 385 మంది పరీక్షకు హాజరయ్యారని, అందులో 232 మంది బాలురు, 153 మంది బాలికలు హజరు కాగా,65 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పరీక్ష హాజరు శాతం 85.55 శాతం నమోదైనట్లు పరీక్ష నిర్వహణ అధికారులు సుమన్ కుమార్, కోడం భాస్కర్ పేర్కొన్నారు. ఈ పరీక్షకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కళ్యాణి తనిఖీ చేసి పరిశీలించారు. మరియు స్థానిక ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుతో ప్రశాంతంగా పరీక్ష ముగిసింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులకు టెంటు, మంచినీటి సౌకర్యం కల్పించినట్లు ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ తెలిపారు.



## ఘనంగా మట్టల ఆదివారము

అచ్చంపేట మార్చి 29 జనం సాక్షి: పట్టణంలోని షాలేము యం. బి. చర్చి లో ఘనంగా మట్టల ఆదివారము నిర్వహించారు యేసు క్రీస్తు గాడిద పై రాజుగా వెల్లి న సందర్భాన్ని పురస్కరించుకుని ఈత మట్టలు చేతపట్టుకొని ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లలు పురవీధుల గుండా మట్టలు చేతబట్టి ర్యాలీ నిర్వహించి అనంతరం మట్టల ఆదివార విశిష్టత ప్రదర్శన ద్వారా సన్ని వేశాన్ని ప్రదర్శించారు. రెవ. అనిల్ కుమార్ ఆలాగే స్థానిక పాస్టర్ పరం జ్యోతి , చైర్మన్ జేమ్స్, వైస్ చైర్మన్ అబ్షాలోము సెక్రటరీ కరుణాకర్, ట్రెజరర్ భాస్కర్, జాయింట్ సెక్రటరీ చంద్రకాంత్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మక్తల్ సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా సుమిత్రమ్మ



మక్తల్, మార్చి 29 (జనంసాక్షి) నారాయణపేట జిల్లా మక్తల్ మండల సర్పంచుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్పంచుల సర్వసభ్య సమావేశంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలిగా నవినోళ్ళ సుమిత్రమ్మ (సంగంబండ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా రవితేజ (ఉప్పరపల్లి), ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు గౌడ్ (పంచలింగాల), కార్యదర్శిగా డి. అశోక్ (నర్సిరెడ్డిపల్లి), కోశాధికారిగా హెచ్. మహేష్ (కొండదొడ్డి) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలిగా ఎన్నికైన నవినోళ్ళ సుమిత్రమ్మను పలువురు సర్పంచులు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు మండల సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపిన సుమిత్రమ్మ, సర్పంచుల సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో ఆవు దూడలు మృతి



వెల్దండ మార్చి 29 (జనంసాక్షి) : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని రాచూర్ గ్రామంలో వీధి కుక్కల దాడిలో రెండు ఆవు దూడలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. రాచూర్ గ్రామానికి చెందిన కొంగళ్ళ అల్లాజి శనివారం సాయంత్రం పాలు పిండుకొని ఇంటికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం పాలు పిండడం కోసం ఆవుల వద్దకు చేరుకొనగా రెండు ఆవు దూడలు మృతి చెంది ఉన్నాయని వాపోయారు.

శనివారం రాత్రి వీధి కుక్కలు జరిపిన దాడిలో ఆవు దూడలు మృతి చెందినట్లు గుర్తించారు. ఆవు దూడలు మృతి చెందడంతో ఉపాధిని కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో వీధి కుక్కలు పెరిగిపోయాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ గున్నెళ్ళ శ్రీనివాస్ ను చరవాణి ద్వారా సంప్రదించగా .. త్వరలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## "ఉల్లాస్ నవ భారత సాక్షరత" మూల్యాంకన పరీక్ష



వెల్దండ మార్చి 29 ( జనంసాక్షి ) : వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో వయోజనుల కోసం "ఉల్లాస్ నవ భారత సాక్షరత మూల్యాంకన పరీక్ష ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఆదివారం ప్రాథమిక పాఠశాల ఆవరణం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాస్యత లేని వయోజనులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణిత జ్ఞానం అందించేందుకు ప్రత్యేక శిక్షణలు మహిళా సంఘాల ద్వారా అందిస్తున్నామని ఐ కె పి సీసీ కిష్టమ్మ పేర్కొన్నారు.అదే విధంగా సమాజ అభివృద్ధికి అక్షరాస్యత ఎంతో కీలకమని,ప్రతి వ్యక్తి కనీస విద్యను పొందితేనే కుటుంబం, గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆమె తెలిపారు.గ్రామంలోని ఆసక్తి గల మహిళలు చురుకుగా పాల్గొని వయోజన విద్యను పొదలని గ్రామ సంఘ సభ్యులు, వలంటీర్లు కృషి సూచించారు. పరీక్ష నిర్వహకులు వి ఓ ఏ లక్ష్మణ్, లక్ష్మి ప్రసన్న, 50 మందికి వయోజన విద్య కింద పరీక్ష రాయించారు. మహిళా సంఘాల సభ్యులు శ్యంపూరి వెంకటమ్మ,నాయిని లక్ష్మమ్మ, అమృతమ్మ, యాదమ్మ,సోని పార్వతమ్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు



మునిపల్లి, మార్చు 29(జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మ రంగా జరుగుతున్నట్లు రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఆది వారం మునిపల్లి మండలంలోని మేళ సంఘం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఆదేశాల మేరకు మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయన్నారు. ఆందోల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో మౌలిక వసతుల కల్పన కోసం మంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ తాటిపల్లి రామిరెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీ ప్రదీప్ రెడ్డి, నాయకులు పాపయ్య, సంగమేశ్, మల్లేశం, మొగులమ్మ, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## జీవరాసులకు హాని కలిగిస్తే చర్యలు

– స్థానిక ఎస్సై జె. నరేష్ కుమార్



వీపనగండ్ల, మార్చి 30( జనం సాక్షి ) వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో శనివారం పేలిన అనుమా నాస్పద పదార్థాలు నాటుబాంబులు కావని మండల ప్రజలు భయాం దోళనకు గురి కావలసిన అవసరం లేదని స్థానిక ఎస్సై జై నరేష్ కుమార్ తెలిపారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన నరేష్ కుమార్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం శనివారం నుండి సోషల్ మీడియాలో నాటు బాంబుల కలకలం భయాందోళనలో ప్రజలు వార్తలు ప్రచురిస్తున్న సందర్భంగా మాట్లాడుతూ అసత్య ప్రచారం నమ్మవద్దని, పేలిన పదార్థాలు నాటుబాంబులు కాదని,పొలాల రక్షణ కోసం, లేదా అడవి పందుల వేట కోసం కొందరు తెలియని వ్యక్తులు చిన్న పేలుడు పదార్థం ఏర్పాటు చేసుకున్నారని అడవి పందులు వాటిని నోటితో తినే సమయంలో వెంటనే పేలి అడవి పందులు చనిపోతాయని తెలిపారు. త్వరలోనే వ్యక్తుల ను గుర్తిస్తామని పొలాల రక్షణ కోసం ఇలాం టివి హానికరమైన రక్షణ ఏర్పాటు చేయ కుం డా ఇతర మార్గాలు వెతుక్కోవాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు అడవి జీవరాసులకు ఎవరైనా హాని కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న జయ తీర్థ స్వామి

మల్దకల్ మార్చి 29 (జనంసాక్షి) ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం తరపున జయ తీర్థ స్వామి సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామివారి చరిత్రను వివరించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రాన్ని పట్వారి అరవిందరావు వారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో వేదెంద్ర దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా పోచమ్మ బోనాలు



కోహెడ మార్చి 29:( జనంసాక్షి ):- కోహెడ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ శాఖ అధ్యక్షులు తిప్పారపు నాగరాజు ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. సంఘ సభ్యులందరూ కుటుంబ సమేతంగా బోనాలను ఊరేగింపుగా తీసుకొని పోచమ్మ గుడి వద్దకు శివసత్తుల నృత్యాలతో, డప్పు చప్పుళ్లతో బోనాలను నెత్తిన ఎత్తుకొని మహిళ లందరూ ఆనందోత్సహాల మధ్య అమ్మవారికి, భక్తిశ్రద్దలతో బోనం, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు రేవోజు సదానందం, మరియు గ్రామ శాఖ గౌరవ అధ్యక్షులు ఇప్పారపు పెద్ద స్వామి, ఉలెంగల లక్ష్మీనారాయణ, రేవోజు లక్ష్మీనారాయణ, ఉల్లెంగల నరేష్, తిప్పారపు చిన్నస్వామి రేవోజు సుధీర్, వనపర్తి మల్లేశం, ఉలెంగల సదానందం తిప్పారపు మల్లేశం, ఆర్.ఆంజనేయులు, వనపర్తి శ్రీనివాస్,వనపర్తి రమేష్, తిప్పారపు రాజు,వి. మధుచారి, విశ్వ బ్రాహ్మణ యువత, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకర్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్



వనపర్తి బ్యూరో మార్చ్ 29 జనంసాక్షి 23వ వార్డు కౌన్సిలర్ పలుస.శ్రీకర్ గౌడ్ 31వ జన్మదినం సందర్భంగా బి.ఆర్.ఎస్ శ్రేణులు,శ్రీకర్ గౌడ్ అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు పెద్ద ఎత్తున పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్డులోని పట్టణ ఇలవేలుపు జమ్ములమ్మ తల్లికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైద్య శిబిరం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి వందలాది మందికి షుగర్,బి.పి,కంటి చూపుతో పాటు వివిధ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

చికిత్స తీసుకున్న పలువురు మాట్లాడుతూ శ్రీకర్ గౌడ్ సేవాభావం కలిగిన యువనాయకుడని, కౌన్సిలర్ కాకముందు నుంచి కూడా పలుసేవా కార్యక్రమాలు నిర్వహించి, పలువురి మన్ననలు పొందారని, వారు భగవంతుణ్ణి ఆదేశాలతో నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాక్షించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేసి శ్రీకర్ గౌడ్, చేత బర్త్ డే కేక్ కట్ చేయించి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో టిఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, కాగితాల. లక్ష్మీనారాయణ,ఉంగ్రం. తిరుమల్, మెకానిక్.శ్రీను,కొల్లాపూర్.రాము, జయరాములు, నందిమల్ల.రాములు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- పశువైద్యాధికారి డాక్టర్ విశాల్

చౌటకూర్, మార్చి 30 (జనం సాక్షి): రైతులు తమ పాడి పశువులను గాలికుంటూ వ్యాధి నుంచి రక్షించేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని పశు వర్ధక శాఖ డాక్టర్ విశాల్ సూచించారు.చౌట్కూర్ మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పశువులకు గాలికుంటూ వ్యాధి సోకితే పాలు తగ్గడం, పశువులు బలహీనపడటం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా పశువులకు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని రైతులను కోరారు. సిబ్బంది, గోపాలమిత్ర సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి



మాజీ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ ఛైర్మెన్ ఇంతియాజ్ ఇసాక్

వనపర్తి బ్యూరో మార్చ్ 29 జనంసాక్షి అక్షర కాన్సెప్ట్ స్కూల్‌లో జరిగిన సంఘటన, సమాజానికి తలవంపు అని, సంఘటనపై జిల్లా మంత్రి ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయం అని ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, స్వగృహంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ మాజీ ఛైర్మెన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు భద్రత లేదని,ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, లేఖ వ్రాయాలన్నారు.బి. ఆర్.ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలచేంజ్ యాజమాన్యానికి ఎమ్మెల్యే కొమ్ముకాయడం సహించరానిదన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్,సయ్యద్.జమీల్,ఇమ్రాన్, అస్లాం,హరీఫ్,ఫజల్,ఏ.కె.పాషా, ముద్దసార్,,అలీమ్,అర్షద్,సాజిద్,నజీరోద్దీన్, చిన్నిమియా, అక్రమ్,వాజీద్, నయ్యుం,ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

## కారు బైకు ఢీ వ్యక్తి మృతి



మిడ్జిల్ మార్చి 29 (జనం సాక్షి) మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో జడ్చర్ల, కల్వకుర్తి ప్రధాన రహదారిపై బస్టాండ్ ఆవరణలో కారు ఢీకొని బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఊరుకొండ మండలం బాల్యలోక్య తండాకు చెందిన దేవ్య తన సొంత పనుల నిమిత్తం తాండ నుండి బోయిన్పల్లి గ్రామానికి చేరుకుని రోడ్డు దాటుతుండగా కల్వకుర్తి నుండి జడ్చర్ల వైపు స్పీడ్‌గా వస్తున్న కారు ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న దేవ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



మిడ్జిల్, మార్చి 29 (జనం సాక్షి) : వస్పుల గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, గొరిగే మదన్ గత కొన్ని రోజుల క్రితం మరణించడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్, మండల అధ్యక్షుడు పాండుతో కలిసి ఆదివారం కుటుంబసభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మధుసూదన్ రెడ్డి, నర్సింహా, ఉప సర్పంచ్ రాఘవేందర్. తదితరులు ఉన్నారు.

## అమ్మకు అక్షరమాల పరీక్ష విజయవంతం



మల్దకల్ మార్చి 29 (జనంసాక్షి) : మండల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారము డిఆర్డిఏ సెర్ప్ జిల్లా విద్యాశాఖ వారి సంయుక్తంగా ఆధ్వర్యంలో ఉల్లాస్ అమ్మకు అక్షరమాల పరీక్షను విజయవంతంగా ముగించారు. మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,ఎంఈఓ సురేష్,గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ ఆధ్వర్యంలో మహిళలకు అక్షరమాల పరీక్షను ప్రారంభించారు. ఎన్ ఐఓఎస్ కు సంబంధించి మహిళలను అక్షరాసులను చేసే కార్యక్రమం భాగంగా ఉల్లాస్ మహిళా అక్షరమాల సమాజంలో అందరూ జీవితకాల అభ్యాసం అర్థం చేసుకోవడం కార్యక్రమం ద్వారా మహిళలకు ఉపయోగపడుతుందని ఉద్దేశంతో ఈ పరీక్ష మహిళలకు ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు మహిళలకు గ్రామస్థాయిలో పరీక్షను రాయడం చదవడం గుణితం వంటి పరీక్ష నిర్వహించారు.వివో ఏలుగా ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారు.గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు,వార్డు సభ్యులు పాల్గొన్నారు. మండలంలో మొత్తం 3,038 మహిళా సంఘాల సభ్యులు పరీక్షకు హాజరయ్యారు.ఇంకా 595 మంది మహిళలు పరీక్షకు హాజరు కావాల్సి ఉంది.క్లస్టర్ పరిధిలో ఉన్న పరీక్ష కేంద్రాల్లో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,ఎంపీఓ జాకీర్ భాష,ఎంఈఓ సురేష్ పర్యవేక్షణ చేశారు.

## టీఎన్‌జీవో ఎన్నికలు విజయవంతం చేయాలి

- తాలూకా అధ్యక్షుడు తిరుపతయ్య



మిడ్జిల్ మార్చి 29 (జనం సాక్షి) : తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా యూనిట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో జడ్చర్ల తాలూకా అధ్యక్షుడు తిరుపతయ్య,ఎన్నికల అధికారి యుగంధర్ నాయుడులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జరగనున్న ఎన్నికల కార్యక్రమాలను ప్రతి ఉద్యోగి సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. నామినేషన్ దాఖలు, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు వంటి అన్ని దశల్లో నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పోలింగ్ రోజున ప్రతి సభ్యుడు తన ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని. పిలుపునిచ్చారు. అభ్యర్థులు నైతిక విలువలు పాటిస్తూ ఎన్నికల్లో పోటీ చేయాలని, ఎన్నికల అనంతరం అందరూ ఐక్యంగా పనిచేసి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ ఎన్నికలను విజయవంతం చేయడంలో యూనియన్ సభ్యులందరూ సహకరించాలని తాలూకా అధ్యక్షుడు తిరుపతయ్య కోరారు.